# GOVERNMENT DEGREE COLLEGE

URAVAKONDA - 515 812

(Accredited by NAAC with B Grade)

Affiliated to S K. University, Ananthapuramu

---

## New Paper Clippings

# జై జవాన్..జై కిసాన్..మేరా భారత్ మహాన్

## -లక్ష్మినరసింహా కాలనీలో ఆజాదీగా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

ఉరవకొండ, ఆగస్టు 10 **ప్రభాతవార్త :** జై జవాన్..జై కిసాన్.. మేరా భారత్ మహాన్ అంటూ విద్యార్థులు నినదించారు. పట్టణంలోని స్థానిక శ్రీ లక్ష్మినరసింహా కాలనీలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ జరుగగా రూరల్ సీఐ బి.శేఖర్ ముఖ్య అతిధిగా హాజరై ర్యాలీను ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములై దేశభక్తిని చాటిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు అల్తాఫ్, వెంకటరాముడు, జైకిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు నాగమల్లి ఓబులేష్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.




**ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కొనసాగిన ర్యాలీను ప్రారంభిస్తున్న సీఐ బి.శేఖర్**

# అవమానించడం, భయం కలిగించడం ర్యాగింగ్‌గా పరిగణించబడుతుంది

## -డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమంలో సీఐ, ఎస్ఐ



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐ బి.శేఖర్

ఉరవకొండ, మే 7 **ప్రభాతవార్త** : ఏ చర్య ద్వారానైనా ఒక విద్యార్థికి అవమానం లేదా భయం కలిగించడం, అవహేళనకు గురైనందు వల్ల గౌరవ భంగం వంటి మానసిక, దైహిక గాయాలు కలుగజేయటం ర్యాగింగ్ నేరంగా పరిగణించబడుతుందని సీఐ బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ అధ్యక్షతన జరుగగా వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 1997లో ర్యాగింగ్ నిషేద చట్టం అమలులోకి వచ్చిందన్నారు. కళాశాలలు, విద్యను బోధించే సంస్థలు, అనాథశకరణాలయాలు, విద్యార్థి వసతిగృహాలు, ట్యుటోరియల్ కాలేజీలు ర్యాగింగ్ చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. వీటిలోనే కాకుండా రోడ్లు, బస్సులు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, వైద్యశాలలు వంటి ప్రదేశాలల్లోనూ ర్యాగింగ్ జరుపడం నేరంగా పరిగణింపబడుతుందన్నారు. ఒక విద్యార్థిని ర్యాగింగ్ ద్వారా అవమానం చేసి అతన్ని బాధించడం జరిగితే 6 నెలల వరకు జైలుశిక్ష 1,000 రూపాయల వరకు జరిమానా విధించబడుతుందన్నారు. దాడి చేయడం లాంటి వాటికి ఏడాది వరకు జైలుశిక్ష, 2,000 రూపాయలు జరిమానా విధించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1,2 కో ఆర్డినేటర్లు డా॥బి.వెంకటరాముడు, ఎస్.ఎ.అల్తాఫ్, అధ్యాపకులు డా॥కె.యం.రాజేష్, డా॥హనుమంతరెడ్డి, బి.రామాంజినేయులు, వి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేత

## -సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండాలన్న ఎస్ఐ టి.పి.వెంకటస్వామి

**ఉరవకొండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పోలీస్‌శాఖ ద్వారా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. వివిద సామాజిక సేవా కార్యక్రమాల్లో వాలంటీర్లు విరివిగా పాల్గొని సేవలందిస్తుండటంతో శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎస్ఐ టి.పి.వెంకటస్వామి వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవలో ఎప్పుడూ ముందుండాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి మాట్లాడుతూ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పోలీసులచేత ప్రశంసా పత్రాలు పొందడం గర్వంగానూ ఆనందంగానూ ఉందని హర్షం వ్యక్తం చేశారు. ఎస్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడడు, ఎన్.ఎ.అల్తాఫ్, వాలంటీర్లను ఈ సందర్భంగా ఆమె అభినందించారు.



**ఎస్ఐ టి.పి.వెంకటస్వామి ద్వారా ప్రశంసా పత్రాలను అందుకొంటున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు**

# జై జవాన్..జై కిసాన్..మేరా భారత్ మహాన్

## -లక్ష్మీనరసింహా కాలనీలో ఆజాదీగా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

ఉరవకొండ, ఆగస్టు 10 ప్రభాతవార్త : జై జవాన్..జై కిసాన్.. మేరా భారత్ మహాన్ అంటూ విద్యార్థులు నినదించారు. పట్టణంలోని స్థానిక శ్రీ లక్ష్మీనరసింహా కాలనీలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో




**ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులతో కొనసాగిన ర్యాలీను ప్రారంభిస్తున్న సీఐ బి.శేఖర్**

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ జరుగగా రూరల్ సీఐ బి.శేఖర్ ముఖ్య అతిధిగా హాజరై ర్యాలీను ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములై దేశభక్తిని చాటిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్లు అల్తాఫ్, వెంకటరాముడు, జైకిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు నాగమల్లి ఓబులేష్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం..!

## -ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్‌పర్సన్ పాటిల్ భారతి



రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్‌పర్సన్ పాటిల్ భారతి

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆరోగ్యవంతులు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చునని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్‌పర్సన్ పాటిల్ భారతి పేర్కొన్నారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం, యూత్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) అనంతపురం విభాగం సహకారంతో ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరుగగా ఆమెతోపాటు ఐఆర్‌సీఎస్ జిల్లా కార్యదర్శి జి.మోహానకృష్ణ, విశ్రాంత ప్రిన్సిపాల్ డా॥ జి.జనార్ధనరెడ్డి, ప్రభుత్వ సీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సి.ఎర్రిస్వామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాటిల్ భారతి మాట్లాడుతూ ఐఆర్‌సీఎస్ ఆవిర్భావం, సేవలు, రక్తదానం ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థుల్లో రక్తదానం చేయడంపై ఉండే అపోహాలను తొలగిస్తూ తన కుమార్తె సైతం ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తుందని వివరించారు. మహిళలు సైతం నిరభ్యంతరంగా రక్తదానం చేయవచ్చుని పిలుపునిచ్చారు. మోహాన కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో రక్తదానం ఆవశ్యకతను వివరిస్తూ రక్తదాతలకు కుల, మత, వర్ణ విభేదాలు లేవని వివరించారు. విశ్రాంత ప్రిన్సిపాల్ డా॥జి.జనార్ధనరెడ్డి , డాక్టర్ సి.ఎర్రిస్వామి మాట్లాడుతూ రక్తదానం చేయడానికి విద్యార్థులు అందరికంటే ముందుండాని పిలుపునిచ్చారు. ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవ అన్న భావాన్ని అలవర్చుకోవాలని, రక్తదానం వ్యక్తి ప్రాణాలు కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. రక్తదాన శిబిరంలో నలుగురు అధ్యాపకుల తోపాటు 35 మంది విద్యార్థులు రక్తదానం చేయగా 100 మంది విద్యార్థులకు రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. రాబోవు రోజుల్లో విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అనంతపురం బ్రాంచి సంయుక్తంగా ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైఆర్‌సీ కోఆర్డినేటర్ నాగజ్యోతిర్మయి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, కె.హనుమంతరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురం వార్త
Sat, 23 April 2022
https://epaper.vaartha.com/c/67602754

# 22న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

## -కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

**ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 22వ తేదీ శుక్రవారం ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్‌క్రాస్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రక్తదాన శిబిరానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్‌పర్సన్ పి.భారతి ముఖ్య అతిథిగా స్థానిక ప్రభుత్వ వైద్యశాల వైద్యులు డాక్టర్ సి.ఎర్రిస్వామిరెడ్డి గౌరవ అతిథిగా హాజరవుతున్నారన్నారు. రక్తదానం చేయదలచినవారు స్వచ్ఛంధంగా తరలివచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. అన్నిదానాల్లో కంటే రక్తదానం మిన్నఅని ఈ అవకాశాన్ని సది వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

అనంతపురం వార్త
Sun, 17 April 2022
https://epaper.vaartha.com/c/67483017

# విద్యార్థులు రక్తదాన ప్రాధాన్యత గుర్తించాలి

**ఉరవకొండ:** విద్యార్థులు రక్తదాన ప్రాధాన్యతను గుర్తించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్‌పర్సన్ కాపు భారతి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రెడ్‌క్రాస్ సొసైటీలు సంయుక్తంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. ప్రిన్సిపాల్ జి.రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాపు భారతి మాట్లాడుతూ విద్యార్థులు అపోహలు వీడి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ రక్త గ్రూపు నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. బాలికలు కూడా రక్తదానం చేయవచ్చని తెలిపారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ దాదాపు 40 మంది విద్యార్థులతో పాటు అధ్యాపకులు రక్తదానం చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐఆర్‌సీఎస్ కార్యదర్శి మోహన్‌కృష్ణ, డాక్టర్ జి.జనార్ధన్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎర్రిస్వామి రెడ్డి, వైఆర్‌సీ కోఆర్డినేటర్ నాగజ్యోతిర్మయి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ వెంకటరాముడు, ఎస్ఏ అల్తాఫ్, హనుమంతరెడ్డి పాల్గొన్నారు.



రక్తదానం చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందిస్తున్న కాపు భారతి

# చికిత్స కంటే నివారణే ఉత్తమమైన మార్గం

## -ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

## -150 మంది విద్యార్థులకు కోవిడ్ వాక్సిన్



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోవిడ్ వాక్సినేషన్‌లో పాల్గొన్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ, డిసెంబర్ 23 ప్రభాతవార్త

ఏ వ్యాధికైనా చికిత్స కంటే నివారణే ఉత్తమమైన మార్గమని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉరవకొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వారి సహకారంతో మహిళా సాధికారత, జాతీయ సేవా పథకం, రెడ్ రిబ్బన్ క్లబ్ వారి ఆధ్వర్యంలో కోవిడ్ వాక్సినేషన్ కార్యక్రమం ఏర్పాటు చేసి 150 మంది విద్యార్థులకు వాక్సిన్ అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడు తూ వాక్సిన్ తీసుకున్నా కరోనా జాగ్రత్తలు తప్పక పాటించాలని ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని సూచించారు.

అనంతపురం వార్త
Fri, 24 December 2021
https://epaper.vaartha.com/c/65148788

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కోవిడ్ వాక్సినేషన్

## -83 మంది విద్యార్థులకు వాక్సిన్ బూస్టర్ డోస్

ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ద్వారా కళాశాల ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో కోవిడ్ వాక్సినేషన్ కార్యక్రమం జరిగింది. వాక్సినేషన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ ప్రారంభించగా 83 మంది విద్యార్థులకు వాక్సిన్ కోవీషీల్డ్, కోవాగ్జిన్ బూస్టర్ డోస్ అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి, అధ్యాపకులు తప్పక బూస్టర్ డోస్ వేయించుకోవాలని పిలుపునిచ్చారు. వాక్సిన్ వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వైఆర్‌సీ కో ఆర్డినేటర్ నాగజ్యోతిర్మయి. ఎన్ఎస్ఎస్ అధికారులు వెంకటరాముడు, అల్తాఫ్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

## -పరీక్షలు నిర్వహించి సూచనలు చేసిన దంత వైద్యులు డాక్టర్ ఎస్.హర్షవర్ధన్



**విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహిస్తున్న దంత వైద్యులు డాక్టర్ ఎస్.హర్షవర్ధన్**

**ఉరవకొండ, ఏప్రిల్ 18 ప్రభాతవార్త :** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్ 1,2 ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రామకృష్ణ అధ్యక్షతన జరిగిన వైద్య శిబిరంలో పట్టణానికి చెందిన వైద్య నిపుణులు డాక్టర్ హర్షవర్ధన్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి దంత సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చిగుళ్ళను ఆరోగ్యంగా ఉంచడానికి నోటి పరిశుభ్రతను పాటించాలని, కనీసం రోజుకి రెండు సార్లైనా పళ్ళు తోముకోవాలని, రోజుకి ఒకసారైనా ఫ్లాస్సింగ్ చేసుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మాట్లాడుతూ వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తే దంతక్షయాన్ని ఎదుర్కొనే పరిస్థితులు ఉండవన్నారు. పాడైపోయిన పళ్ళను పూర్వ స్థితికి తీసుకురావడానికి నేడు అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉన్నాయని వైద్యులను సంప్రదించి తగిన చికిత్స పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్లాఫ్, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

అనంతపురం వార్త
Tue, 19 April 2022
https://epaper.vaartha.com/c/67519230

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

## -ర్యాలీ, మానవహారంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ప్రిన్సిపాల్ డా॥జి. రామకృష్ణ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక



పర్యావరణ దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తదితరులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1,2 ఆధ్వర్యంలో సోమవారం ప్రిన్సిపాల్ నేతృత్వంలో పట్టణంలో అవగాహన ర్యాలీ, అనంతపురం-బళ్లారి 42 నంబర్ జాతీయ రహదారి ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చెట్లు పెంచడంవల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతిఒక్కరూ బాధ్యతగా నడుచుకుంటే తప్ప రాబోవు రోజుల్లో పర్యావరణ సమతుల్యత కొరవడి అనేక సమస్యలు ఎదుర్కోక తప్పదన్నారు. మొక్కలునాటి అవిపెరిగి పెద్దవయ్యేలా చూడటం తోపాటు అభివృద్ధి, ఇతరత్రా కార్యక్రమాలపేరుతో అడవులు అంతరించిపో కుండా కాపాడుకోవాల్సి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.కె.అరుణజ్యోతి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి.వెంకటరాముడు, ఎస్.ఎ.అల్తాఫ్, యు.సీతారామగుప్త, బి.రామాంజినేయులు, ఫిజికల్‌డైరెక్టర్‌ప్రశాంత్ ఇతరఅధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురం వార్త
Tue, 07 June 2022
https://epaper.vaartha.com/c/68478231

# పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ చెట్లు నాటండి

### -గ్రీన్ ఆర్మీ అవగాహన సదస్సులో తహశీల్దార్ సి.మునివేలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్ సి.మునివేలు

**ఉరవకొండ, మార్చి 25 ప్రభాత వార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక ్కరూ చెట్లు నాటి వాటిని సంరక్షించాలని మండల తహశీల్దార్ సి.మునివేలు పిలుపునిచ్చారు. శ్రీ జి.ప్రకృతి ధర్మపీఠం ట్రస్టు, జై కిసాన్ ఫౌండేషన్, నిస్వార్థ సంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న అనంత కోటి వృక్ష మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఆర్మీ ఏర్పాటుకై పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.కె.అరుణజ్యోతి అధ్యక్షతన జరిగిన సదస్సుకు ఆయన విశిష్ట అతిథిగా హాజరుకాగా ఆర్డీటీ సంస్థ రీజినల్ డైరెక్టర్ కె.క్రిష్ణారెడ్డి, లయన్స్ క్లబ్ జోనల్ ఛైర్మెన్ టి.గణేష్‌బాబు, జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లు సమస్త ప్రాణకోటికి జీవనాధారమని వాటిని పరిరక్షించుకోవడం అందరి బాధ్యతన్నారు. చెట్లు కొట్టేయడం, అడవులు తరిగిపోవడం కారణంగానే సకాలంలో వర్షాలు కురవక కరువు నెలకొంటోందన్నారు. ప్రతిఒక్కరూ మొక్కలు నాటి అవి పెరిగి పెద్దవయ్యేంత వరకు సంక్షించే బాధ్యతను తీసుకోవాలని కోరారు. గ్రీన్ ఆర్మీలో సభ్యులుగా చేరి ఒక్కొక్కరు 5 మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1,2 ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకటరాముడు, ఎస్.ఎ.అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం వార్త
Sat, 26 March 2022
https://epaper.vaartha.com/c/67040384

# జాతీయ భాష హిందీపై అందరూ పట్టు సాధించాలి

**ఉరవకొండ, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** జాతీయ భాష హిందీపై అందరూ పట్టు సాధించాలని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం జాతీయ హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కువ మాట్లాడే భాషల్లో హిందీ రెండవ స్థానం ఉందని ఇది భారతీయులు మనం గర్వించదగ్గ విషయమన్నారు. హిందీ జాతీయ భాష కావడంతో ప్రతిఒక్కరూ మాట్లాడటం, రాయడంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్.ఎ.అల్తాఫ్, వి.గోపి, ఎస్.నారాయణస్వామి, డా॥బి.వెంకటరాముడు, ఎ.సి.సురేఖ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గవిమఠం బ్రహ్మోత్సవాలకు 30 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

## -పోలీసుశాఖ విజ్ఞప్తితో పంపిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల



బ్రహ్మోత్సవాలకు వాలంటీర్లను పంపుతున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీ గవిమఠ సంస్థానంలో వెలసిని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి 30 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను పంపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ మంగళవారం తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా కీలకమైన బ్రహ్మరథోత్సవం మార్చి 1న జరుగనుండగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవాంఛనీయ ఘటనలను నియంత్రించడానికి వాలంటీర్లను పంపాలని పోలీసులు విజ్ఞప్తి మేరకు వాలంటీర్లను పంపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, అధ్యాపకులు డా॥కె.హనుమంతరెడ్డి, బి.రామాంజినేయులు, యు.సీతారామ్‌గుప్త, డి.ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

## -అక్షరాల విలువను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్న వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి

**ఉరవకొండ, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త**




కార్యక్రమంలో మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి

పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కె.అరుణజ్యోతి మాట్లాడుతూ అక్షరాస్యత వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ అక్షరం అజ్ఞానం నుండి విజ్ఞానాన్ని అందిస్తుందని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. చరిత్ర అధ్యాపకులు డా॥కె.సుధాకర్, ఆంగ్ల అధ్యాపకులు డా॥కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ విద్య యొక్క చారిత్రక ప్రస్థానాన్ని, దేశాభివృద్ధి గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామం ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎన్.ఎ.అల్తాఫ్, తెలుగు, భౌతికశాస్త్ర అధ్యాపకులు వి.గోపి, డా॥కె.చంద్రశేఖర్‌రెడ్డి, డా॥పి.రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**-ర్యాలీ, మానవహారంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ**



పర్యావరణ దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తదితరులు

ఉరవకొండ, జూన్ 6 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ప్రిన్సిపాల్ డా॥జి. రామకృష్ణ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-1,2 ఆధ్వర్యంలో సోమవారం ప్రిన్సిపాల్ నేతృత్వంలో పట్టణంలో అవగాహన ర్యాలీ, అనంతపురం-బళ్లారి 42 నంబర్ జాతీయ రహదారి ప్రధాన కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ చెట్లు పెంచడంవల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ప్రతిఒక్కరూ బాధ్యతగా నడుచుకుంటే తప్ప రాబోవు రోజుల్లో పర్యావరణ సమతుల్యత కొరవడి అనేక సమస్యలు ఏదుర్కొక తప్పదన్నారు. మొక్కలునాటి అవిపెరిగి పెద్దవయ్యేలా చూడటం తోపాటు అభివృద్ధి,ఇతరత్రా కార్యక్రమాలపేరుతో అడవులు అంతరించిపో కుండా కాపాడుకోవాల్సి అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.కె.అరుణజ్యోతి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి.వెంకటరాముడు, ఎస్.ఎ.అల్తాఫ్, యు.సీతారామగుప్త, బి.రామాంజినేయులు, ఫిజికల్‌డైరెక్టర్‌ప్రశాంత్ ఇతరఅధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

అనంతపురం వార్త
Tue, 07 June 2022
https://epaper.vaartha.com/c/68478231

# సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర అమోఘం

## -ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

ఉరవకొండ, జూలై 25 ప్రభాతవార్త : సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల పాత్ర అమోఘమని ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని మోపిడి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో జరుగగా కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు అధ్యక్షత వహించగా గ్రామ సర్పంచ్ మేకల సిద్దప్ప, బ్రహ్మశ్రీ సంజప్ప తాత ఆలయ కమిటీ సభ్యులు సురేష్, ఎర్రిస్వామిలతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి.రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు గ్రామ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిబిరంలో అంకితభావంతో సేవలందించాలన్నారు. తొలిరోజు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు శ్రీ సంజప్ప తాత ఆలయ ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు బి.వెంకటరాముడు, ఎస్.ఎ.అల్తాఫ్, ఫిజికల్ డైరెక్టర్ బి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక శిబిరానికి వెళుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

అనంతపురం వార్త
Tue, 26 July 2022
https://epaper.vaartha.com/c/69393590

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

## - పట్టణ ప్రధాన వీధుల్లో రెపరెపలాడిన మువన్నెల జండా




**ఉరవకొండలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జరిగిన ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ**

**ఉరవకొండ, ఆగస్టు 8 ప్రభాతవార్త**

దేశానికి స్వాతంత్ర్య సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ పట్టణంలో సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో భారీర్యాలీ కొనసాగింది. స్థానిక కళాశాల నుండి విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు జాతీయ జండాలను చేతబట్టగా ప్రారంభమైన ర్యాలీ పట్టణ ప్రధాన వీధుల గుండా క్లాక్‌టవర్ వరకు కొనసాగింది. ర్యాలీలో మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు హోరెత్తాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ కె.ఎన్.అరుణజ్యోతి, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు వెంకటరాముడు, అల్తాఫ్, ఫిజికల్ డైరెక్టర్ ప్రశాంత్, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జై జవాన్..జై కిసాన్..మేరా భారత్ మహాన్

## -లక్ష్మీనరసింహా కాలనీలో ఆజాదీగా అమృత్ మహోత్సవ్ ర్యాలీ

ఉరవకొండ, ఆగస్టు 10 **ప్రభాతవార్త :** జై జవాన్..జై కిసాన్.. మేరా భారత్ మహాన్ అంటూ విద్యార్థులు నినదించారు. పట్టణంలోని స్థానిక శ్రీ లక్ష్మీనరసింహా కాలనీలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో




**ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో కొనసాగిన ర్యాలీను ప్రారంభిస్తున్న సీఐ బి.శేఖర్**

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ ర్యాలీ జరుగగా రూరల్ సీఐ బి.శేఖర్ ముఖ్య అతిధిగా హాజరై ర్యాలీను ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ప్రతిఒక్కరూ భాగస్వాములై దేశభక్తిని చాటిచెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్లు అల్తాఫ్, వెంకటరాముడు, జైకిసాన్ ఫౌండేషన్ ప్రతినిధులు నాగమల్లి ఓబులేష్, జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్

## -రికార్డుల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారన్న ప్రిన్సిపాల్



ఆడిట్ బృందంతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

**ఉరవకొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నత విద్యా కమీషనరేట్ నియమించిన బృందం శుక్రవారం అకాడమిక్ ఆడిట్ నిర్వహించిందని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ తెలిపారు. బృందం సభ్యులు జి.పవన్‌కుమార్, డా॥కె.గోపినాయక్ వివిధ శాఖలకు సందర్శించి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు తీసుకొంటున్న చర్యలను, రికార్డుల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని పేర్కొన్నారు. పరిశోధనాత్మక విద్యాబోధనను ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే నైపుణ్యాన్ని పెంపొందించడంపై దృష్టి పెట్టాలని సూచించారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడానికి తీసుకొంటున్న చర్యలను బృందానికి తాను వివరించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా॥కె.రాజేష్, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా॥కె.హనుమంతరెడ్డి, డా॥బి.వెంకటరమణ, ఎన్.ఎ.అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను పూజిద్దాం..
# పర్యావరణాన్ని పరిరక్షిద్దాం..!
## -రీజినల్ జాయింట్ డైరెక్టర్ డా॥నాగలింగారెడ్డి పిలుపు

ఉరవకొండ, ఆగస్టు 30 ప్రభాతవార్త : మట్టి వినాయకులను పూజిస్తూ పర్యావరణాన్ని పరిరక్షించి కాలుష్యాన్ని నివారిద్దామని రీజినల్ జాయింట్ డైరెక్టర్ డా॥నాగలింగారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, ఎకో క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చేసిన గణపతి విగ్రహాలను వాడకుండా మట్టితో చేసిన (ఎకో ఫ్రెండ్లీ గణేష్) పర్యావరణ రహిత గణేష్ విగ్రహాలను పూజించాలని ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మట్టి విగ్రహాల తయారి పోటీలను నిర్వహించగా విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మట్టి విగ్రహాల తయారీలో ప్రతిభ చాటారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు జై కిసాన్ ఫౌండేషన్ ప్రోత్సాహక బహుమతులను అందించనుంది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, ఎకో క్లబ్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.




మట్టి వినాయకులకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇండక్షన్ ప్రోగ్రామ్

## -కళాశాల ప్రస్థానాన్ని వివరించిన ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ

**ఉరవకొండ, ఏప్రిల్ 11 ప్రభాతవార్త :** కమీషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఇండక్షన్ ప్రోగ్రామ్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల ప్రస్థానాన్ని ఆరంభం నుంచి నేటి వరకు వివరిస్తూ కళాశాలలో ఉన్నటువంటి మౌళిక సదుపాయాలు, ప్రస్తుతంవున్న కోర్సులు, చదువుకోవాల్సిన సెమిస్టార్ వారి పాఠ్యాంశాలు, ఫీజు వివరాలు తెలియజేశారు. నేటివరకు కళాశాల సాధించిన ప్రగతిని వివరిస్తూ కళాశాలలో విద్యార్థుల సమస్యలు దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం పనిచేస్తున్న వివిద కమిటీలు, వాటి ప్రాధాన్యతను తెలియజేస్తూ విద్యార్థులకు కళాశాల ప్రవర్తన నియమావళిని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్.కె.అరుణజ్యోతి, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా॥ కె.ఎం.రాజేష్; ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా॥బి.వెంకటరాముడు, ఎస్.ఎ.అల్తాఫ్, డా॥కె.హనుమంతురెడ్డి, హెచ్.శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం వార్త
Tue, 12 April 2022
https://epaper.vaartha.com/c/6738498

# ప్రతి విద్యార్థి తప్పక ఇంటర్న్‌షిప్‌లో పాల్గొనాలి

**-అవగాహన కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ**




**విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ జి.రామకృష్ణ**

**ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :**

ప్రతి విద్యార్థి తప్పకుండా ఇంటర్న్‌షిప్‌లో పాల్గొనాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥జి.రామకృష్ణ సూచించారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఇంటర్న్‌షిప్‌పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉన్నత విద్యలో భాగంగా చేపట్టిన సంస్కరణలలో ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్ సర్వీస్ ప్రాజెక్టు, ఇంటర్న్‌షిప్ తప్పనిసరిగా చేయాలన్నారు. ప్రస్తుతం డిగ్రీ ద్వితీయ ఏడాది విద్యార్థులు వివిధ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయాలని పేర్కొన్నారు. ఈ ఇంటర్న్‌షిప్ వల్ల విద్యార్థులకు పరిశ్రమలతో అవినాభావ సంబంధం ఏర్పడుతుందని తద్వారా వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. త్వరలో డిగ్రీ కళాశాల నుంచి 260 మంది విద్యార్థులు వివిధ కంపెనీలు, సంస్థల్లో ఇంటర్న్‌షిప్ చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. విద్యార్థులకు కేటాయించిన సంస్థలలో విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ తమ నైపుణ్యాలను భవిశత్తు ఉపాధికి అనుగుణంగా వృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం వెలకట్టలేనిది..అది ప్రాణదానంతో సమానం..!

**-లయన్స్‌క్లబ్ రక్తదాన శిబిరంలో సీఐలు వి.హరినాథ్, బి.శేఖర్**




రక్తదానాన్ని పరిశీలిస్తున్న అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

ఉరవకొండ, అక్టోబర్ 1 ప్రభాతవార్త : రక్తదానం వెలకట్టలేనిదని అత్యవసర పరిస్థితుల్లో ఎందరో ప్రాణాలను నిలబెడుతుందని ఉరవకొండ అప్‌గ్రేడ్ స్టేషన్ సీఐ వి.హరినాథ్, రూరల్ సీఐ బి.శేఖర్ పేర్కొన్నారు. ఉరవకొండ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని స్థానిక లయన్స్‌క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించగా 49 మంది స్వచ్చంధంగా రక్తదానం చేశారు. దాతల నుండి సేకరించిన రక్తాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేకరించి అనంతపురంలోని రక్త నిలువ కేంద్రానికి తరలించింది. అంతకుముందు క్లబ్ అధ్యక్షుడు సప్తగిరి మల్లికార్జున అధ్యక్షతన జరిగిన రక్తదాన శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఐలతో పాటు రెడ్ క్రాస్ సొసైటీ ప్రత్యేకాధికారి లక్ష్మణ్‌ప్రసాద్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసరంగా వివిద ఆపరేషన్ల సమయంలో, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులకు రక్త ఎక్కించాల్సి వచ్చినపుడు రోగి బ్లడ్ గ్రూపుకు సంబంధించిన రక్తంను దాతల నుండి లేదా బ్లడ్ బ్యాంకుల నుండి కొనగోలు చేసి ఎక్కించడం జరుగుతుందన్నారు. రక్తదాన శిబిరంలో స్థానిక ప్రభుత్వ, మహాత్మా డిగ్రీ కళాశాలల వలంటీర్లు స్వచ్చంధంగా పాల్గొని శిబిరం విజయవంతానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సప్తగిరి మల్లికార్జున, కోశాధికారి టెక్కే నజీర్ సాబ్ రీజినల్ కో ఆర్డినేటర్ టి.గణేష్‌బాబు, ప్రతినిధులు యేళ్ల ప్రభాకర్‌నాయుడు, యం.సి.నాగభూషణ, రెడ్డిమాసి సత్యనారాయణ, యం.సి.జయకృష్ణ, బి.క్రిష్ణమోహన్, గంగాధర్, ఇంద్రావతి సురేంద్ర పాల్గొన్నారు.

కదిలించే వార్త
తెలుగు దినపత్రిక

# ఉమ్మడి అనంతపురం

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్




కదిలించేవార్త-విడపనకల్

అవసరంలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఉరవకొండ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్ పేర్కొన్నారు. ఉరవకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శేఖర్,రెడ్ క్రాస్ సంస్థ ఎస్ఓడి డాక్టర్ లక్ష్మణ్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సప్తగిరి మల్లికార్జున లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామం అన్నారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోనే కాకుండా వ్యక్తిగతంగా కూడా అవసరంలో ఉన్న వారికి అవకాశం ఉన్నంతవరకు తన శక్తి మేరకు సేవా కార్యక్రమాలు చేపడతారని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజంలో అందరికీ ఆదర్శంగా ఉండాలని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా ఎలాంటి ఇబ్బందులు ఉండవని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడానికి ముందుకు రావాలని సూచించారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో,అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికి ముఖ్యంగా చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు,ప్రమాదాలకు గురైన వారికి మనకు తెలియకుండానే మనం సహాయం చేసిన వారవుతామన్నారు. రక్తదాన శిబిరం కార్యక్రమంలో భాగంగా ఉరవకొండ ప్రజాశక్తి రిపోర్టర్ వెంకటేశులు రక్తదానం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరినాథ్,రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు,ప్రభుత్వ,ప్రైవేట్ మహాత్మా డిగ్రీ కళాశాల అధ్యాపకులు,ఎన్ఎస్ఎస్ విద్యార్థిని, విద్యార్థులు, లయన్స్ క్లబ్ కార్యదర్శి. లక్ష్మీనారాయణ,ట్రెజరర్ నజీర్, కార్యవర్గ సభ్యులు గణేష్ బాబు,ప్రభాకర్ నాయుడు,నాగభూషణ,నాగేశ్వర్ రావు,విక్రమ్,సురేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

వార్త

# జెకె ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత ఇంటెన్సివ్ తరగతులు

## - యువ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త

అనంతపురం నగరంలో మహిళా పారిశ్రామిక వేత్త జెకె వేద ఫౌండేషన్‌చైర్మన్ జ్యోతి ఏర్పాటు చేసిన జేకె ఇండస్ట్రీస్ అరేక ఉత్పత్తుల యూనిట్‌లో మొదటి సారిగా ఒక నెల రోజుల పాటు 101 మంది విద్యార్థులకు గత వారం రోజులుగా ఇంటెన్సివ్ శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ, ఉరవకొండ ప్రభుత్వ కళాశాల శిక్షణ తరగతుల పర్యవేక్షణ చేయుటకు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్యం అంటేనే ఆసుపత్రి, ఆపద అంటేనే పోలీస్ శాఖ, న్యాయం కోసం అంటేనే కోర్టులు గుర్తొచ్చి నటుగానే పరిశ్రమలు, స్వయం ఉపాధి అంటేనే జిల్లా పరిశ్రమల శాఖ గురు రావాలని విద్యార్థులకు సూచించారు. అదే విధంగా వీరంతా చదువు పూర్తి కాగానే కేవలం ఉద్యోగం కోసమే కాకుండా ఉత్సాహవంతులు, పరిశ్రమల ఏర్పాటు, స్వయం ఉపాధి అవకాశాల కోసం ప్రయత్నం చేయాలని, ఇందుకు స్ఫూర్తిగా జేకె ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసిన మహిళా పారిశ్రామిక వేత్త జ్యోతి స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది ధైర్యంగా ముందుకు రావాలని ఆకాంక్షించారు. జెకె ఇండస్ట్రీస్ అధినేత జ్యోతి మాట్లాడుతూ.. మంచి భవిష్యత్తు కోసం సమయం వృథా కాకుండా, చదువుకుంటూనే ఉపాధి, పరిశ్రమలవైపు యువత ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి డిఐసి అధికారి కళాశాల ప్రిన్సిపాల్ డా.రామకృష్ణ, అతిథులు, అధికారులకు ప్రణయ్ స్వాగతం పలుకగా, ప్రజ్వలిత ధన్యవాదాలు తెలిపారు. వీరితోపాటు కళాశాల లెక్చరర్ భవాని, ఎస్ఎల్‌వి ఇంజినీరింగ్ వర్క్స్ యాజమాని వేణు, విద్యార్థిని విద్యార్థులు, యూనిట్ సిబ్బంది మణెమ్మ, రామాంజి పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

Date: 01/10/2022, Edition: Ananthapuram(Ananthapur Dist), Page: 3
Source : https://epaper.vaartha.com/

# పోలింగ్ కేంద్రాలవద్ద ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల విస్తృత సేవలు

## -ప్రశంసలందుకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 12 మంది వాలంటీర్లు



పోలింగ్ కేంద్రంవద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ మహిళా వాలంటీర్లు

**ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త :** పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన 12 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందించిన సేవలు ప్రశంసలను అందుకున్నాయి. పోలింగ్ ప్రారంభానికి ముందు పోలింగ్ కేంద్రాల వద్దకు చేరుకొని 'మే ఐ హెల్ప్ యు' అనే ప్లకార్డులు ప్రదర్శిస్తూ మహిళ, పురుష వాలంటీర్లు పోలింగ్ ముగిసి బ్యాలెట్ బాక్సులు జిల్లా కేంద్రానికి తరలించేంతవరకు కూడా సేవలందించారు. ఓటరు పోలింగ్ కేంద్రానికి చేరుకోనే వారి సందేహాలను నివృత్తిచేసి వారికి తగిన సూచనలలివ్వడం, ఎవరైనా నడవలేనివారు, దివ్యాంగులు వస్తే వారిని ట్రై సైకిళ్లలో పోలింగ్ కేంద్రంవద్దకు తీసుకెళ్లడం లాంటి సేవలకు అందరి ప్రశంసలు లభించాయి.

# బ్రెయిన్ సర్జరీ చేయించుకొని కూడా ఓటు వేయడానికి వచ్చిన 80 ఏళ్ల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాల్తూరు శివయ్య

## -వీల్‌చైర్‌లో పోలింగ్ కేంద్రానికి తీసుకొచ్చిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



ట్రై సైకిల్‌లోవచ్చిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాల్తూరు శివయ్య

ఉరవకొండ, మార్చి 13 ప్రభాతవార్త : కేవలం 10 రోజుల క్రితం బ్రెయిన్ (క్రేనియాటమి) ఆపరేషన్ చేయించుకున్న పట్టణానికి చెందిన 80 సంవత్సరాల వయసు గల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాల్తూరు శివయ్య సోమవారం జరిగిన పశ్చిమ రాయలసీమ పట్ట భద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో పట్ట భద్రుల ఓటును వినియోగించుకొని అందరికీ ఆశ్చర్యపోయేలా చేశారు. ఇద్దరు కొడుకులతో కలిసి తలకు పెద్ద కట్టుతో కారులో పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఆయన్ను ఎన్నికల విధులకు వినియోగించబడిన స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వీల్‌ఛైర్‌లో కూర్చోబెట్టి కుదుపులు ఉండకూడదని వీల్‌ఛైర్‌ను ఎత్తుకొనిమరీ ఆయన్ను పోలింగ్ కేంద్రంకు తీసుకెళ్లగా ఆయన పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన్ను పోలింగ్ కేంద్రానికి వీల్‌ఛైర్‌లో ఎత్తుకొని తీసుకురావడంతో క్యూలైన్లో నిల్చున్న వారందరూ అవాక్కవ్వాల్సి వచ్చింది. ఓటు హక్కు ఉండీ కూడా ఏవో సాకులతో హక్కును వినియోగించుకోని వారున్న నేటి పరిస్థితుల్లో ఆయన అందరికీ స్ఫూర్తిప్రధాతగా నిలిచారని చెప్పవచ్చు. నా ఓటు హక్కును నేను తప్పకుండా వినియోగించుకోవాలన్న ఉద్దేశంతోనే ఎంత ఇబ్బందిగా ఉన్నా వచ్చాయని వృద్ధుడైన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పాల్తూరు శివయ్య అన్నారు.